

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

మంగళవారం 30-06-2026 | పేజీలు :08


## రెండు బాధ్యతలతో సతమతం

**అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్, ఆర్పీ లే బీఎల్ఓలు..**
**ఒకవైపు సాధారణ విధులు.. మరోవైపు ఓటరు జాబితా సవరణ..**
**పెరుగుతున్న పని భారం..ఇబ్బందులు పడుతున్న బీఎల్ఓలు..**




**సూర్యాపేట, జూన్ 29 (విజన్ ఆంధ్ర)**

పట్టణాలు, గ్రామాల్లో బూత్ లెవల్ ఆఫీసర్లుగా (బీఎల్ఓలు) విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ప్రస్తుతం రెండు బాధ్యతలను ఒకేసారి నిర్వహించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ,ఆశ వర్కర్ లు గర్భిణుల, బాలింతలు, చిన్నారుల సంక్షేమ,ఆర్పీ లు కార్యక్రమాలు, ఆరోగ్య సేవలకు సంబంధించిన తమ నిత్య విధులు నిర్వర్తిస్తూనే, మరోవైపు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను పూర్తి చేయాల్సి వస్తోందని చెబుతున్నారు. పని భారం పెరగడంతో రెండు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం కష్టంగా మారిందని వారు పేర్కొంటున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఎల్వో లు తమ శాఖకు సంబంధించిన రోజువారీ విధులను నిర్వహిస్తూనే, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని కూడా పూర్తి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు.ఇంటింటి సర్వే నిర్వహించాల్సి వస్తుండగా, అదే సమయంలో కార్యాలయ విధులు కూడా నిర్వహించాల్సి రావడంతో సమయాభావం ఏర్పడుతోందని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఓటరు జాబితా పనులను నాణ్యతతో, గడువులోగా పూర్తి చేయడం సవాలుగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అంగన్వాడి, ఆశ వర్కర్, ఆర్పీ ల అధికారులు ముందు మీ డ్యూటీ తర్వాత ఆ డ్యూటీ చేయండి అని ఇబ్బందులు పెడుతున్నారని ఏ డ్యూటీ చేయాలో తెలియక సతమతమవుతున్నామని తెలిపారు.ఓటరు జాబితా సవరణ పనుల గురించి మా అధికారులకు తెలియజేసి మాకు తగిన సమయం, అవసరమైన సహకారం కల్పించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## హ్యామ్ రోడ్లతో రాష్ట్ర రూపురేఖలు మారుతాయి

### రెండేళ్లలో రూ.7,110 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టాం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూన్ 29 (విజన్ ఆంధ్ర);**
హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యాం) రోడ్లతో రాష్ట్ర రూపురేఖలు పూర్తిగా మారుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రోడ్లు అభివృద్ధి చెందితే పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉంటుందని, తద్వారా స్థానిక యువత, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. సోమవారం నల్లగొండలోని ప్రకాశం బజార్‌లో నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి, పూజా కార్యక్రమం అనంతరం ఎంపీ రఘువీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. విలేకరులతో మాట్లాడిన మంత్రి, రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్న హ్యాం ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా కనగల్ మండల కేంద్రంలో పైలాన్ ప్రారంభించామని వెల్లడించారు. మంత్రిగా రెండేళ్ల కాలంలోనే ప్లాన్, నాన్ ప్లాన్ కింద రూ.7,110 కోట్ల నిధులు మంజూరు చేయించుకుని రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సీఆర్ఐఎఫ్ కింద జంక్షన్లు, సీసీ రోడ్లకు రూ.1,900 కోట్లను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి మంజూరు చేయించుకున్నామని, రానున్న రెండు రోజుల్లో మరోసారి ఢిల్లీకి వెళ్లి రోడ్ల కోసం అదనంగా రూ.1,000 కోట్లు మంజూరు చేయించుకుంటామని తెలిపారు. విజయవాడ-హైదరాబాద్ ఫోర్ లైన్‌కు టెండర్లు పిలిచామని, రీజనల్ రింగ్ రోడ్డుకు కూడా టెండర్లు పిలిచామని, జూలై 6న టెండర్లు జరుగుతాయని మంత్రి పేర్కొన్నారు. రూ.11 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతాయని, రూ.13 వేల కోట్లతో

## శివాలయంలో స్పటిక లింగానికి పూజలు

యాదగిరిగుట్ట, జూన్ 29 (విజన్ఆంధ్ర)



యాదాద్రి కొండపైని అనుబంధ దేవాలయం శ్రీ పర్వతవర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తిశ్రద్ధల మధ్య విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్పటిక లింగానికి ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, రుద్రహోమం, ప్రత్యేక అర్చనలు ఘనంగా నిర్వహించారు.పార్వతీదేవికి కుంకుమార్చన జరిపిన అర్చకులు, అనంతరం స్వామివారికి పవిత్ర అభిషేకాలు నిర్వహించి బిల్వదళాలు, సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక మంగళహారతులు సమర్పించి భక్తులకు స్వామివారి దివ్య దర్శనం కల్పించారు. సోమవారం కావడంతో ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని శివపార్వతుల ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29 విజన్ ఆంధ్ర



కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 69అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 31, జిల్లా గ్రామీణాభివృది 7, సర్వే ల్యాండ్ 6, మున్సిపాలిటీ 6, వ్యవసాయ 4, సంక్షేమ శాఖ 3, ,ఆర్టీసీ 2, జిల్లా పరిషత్ 2, చేనేత , కోపరేటీవ్, సమాచార శాఖ, విద్య, బి.సి వెల్ఫర్, హౌసింగ్, వైద్య ఆరోగ్య, పంచాయతీ,శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఈ ఓ జెడ్పి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డి. ఆర్.ఓ జయమ్మ, పిడి హౌసింగ్ అలివేలు , ఆర్డీవో కృష్ణారెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూన్ 29 (విజన్ ఆంధ్ర):**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,812 మంది బీఎల్ఓలను నియమించి వారికి కిట్లు, టీ-షర్టులు, క్యాపులు, ఐడీ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి బీఎల్ఓకు రెండు రకాల ఎన్యుమరేషన్ ఫారాలను అందించామని, ఇప్పటివరకు జిల్లాలో 94 శాతం ఫారాల పంపిణీ పూర్తయిందని వెల్లడించారు. బీఎల్ఓలు, సూపర్వైజర్లు ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందజేస్తున్నారని, సాంకేతిక సమస్యలు లేవని, మిగిలిన ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఫారాల పంపిణీ, సేకరణను వేగవంతం చేయాలని, బీఎల్ఓలు విధుల్లో తప్పనిసరిగా ఐడీ కార్డు, టీ-షర్టు, క్యాప్ ధరించాలని ఆదేశించారు. ఏఆర్వోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ఫారంలో ఓటరు ఫోటో, సంతకం తప్పనిసరిగా ఉండేలా చూడాలని సూచించారు. సర్ ప్రక్రియపై సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన పెంచాలని, నిర్ణీతగడువులోగా ఫారాల పంపిణీ పూర్తి చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) శ్రీకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కుల కోసం రజిలేని పోరాటాలకు సిద్ధం

**భువనగిరి జూన్ 29(విజన్ ఆంధ్ర):**



గిరిజన తండాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గిరిజన సమైక్య యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశానికి అంజయ్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల భూ హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గిరిజనుల భూములను రక్షిస్తూ, అక్రమ ఆక్రమణలను అరికట్టి, తండాలకు మౌలిక వసతులు కల్పించాలని, అలాగే గిరిజన యువతకు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలు వెంటనే విడుదల చేయాలని, గిరిజన సంక్షేమ కార్పొరేషన్లను బలోపేతం చేయాలని కోరారు. తండా గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గిరిజనులకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని, గిరిజనుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల న్యాయమైన హక్కుల సాధన కోసం జరిగే ప్రతి ఉద్యమానికి పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని గిరిజనులు ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ధీరవత్ విట్టల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, గిరిజన సమైక్య నాయకురాలు స్వరూప, లక్ష్మణ్ నాయక్, శుక్రు నాయక్, గంగారాం నాయక్, సుశీల నాయక్, రామచంద్ర, రఘుపతి నాయ,క్ లక్పతి నాయక్, అన్నేమైన వెంకటేష్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జల మహోత్సవం

**నడిగూడెం, జూన్ 29 (విజన్ ఆంధ్ర):**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎక్లాస్‌ఖాన్ పేట తండా గ్రామంలో, హర్ ఘర్ జల్–జల్ అర్పాన్ దివస్ జల మహోత్సవం, కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు తాగునీటి సంరక్షణ, నాణ్యతపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భం గా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, సిబ్బంది ధరావత్ శ్రీను, బానోత్ బాలకృష్ణలు క్షేత్రస్థాయిలో బోర్‌వెల్ నీరు, ఆర్‌ఓ ప్లాంట్ నీరు మరియు మిషన్ భగీరథ తాగునీటి మధ్య ఉన్న వ్యత్యాసాలను ప్రత్యక్షంగా ప్రదర్శించి వివరించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ శుద్ధమైన తాగునీటిని ఉపయోగించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వారు ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సురక్షితమైన తాగునీటినే తాగాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుతూ భావితరాలకు నీటి వనరులను కాపాడాలని కోరారు.అనంతరం సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి వెంకటరమణ మాట్లాడుతూ. జలమే జీవనాధారం అని, నీటి విలువను గుర్తించి ప్రతి గింజలాగే ప్రతి బొట్టును సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన నీటి కొరత రాకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే నీటి పొదుపు చర్యలు పాటించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శోభన్ వర్మ, ఉపసర్పంచ్ బానోత్ ప్రమీల, వార్డు సభ్యులు ధరావత్ అమ్రు, వాంకడోతు కౌశల్య, గ్రామ పెద్దలు బానోత్ వెంకన్న, ధరావత్ తారాసింగ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**గుండాల, జూన్ 29 (విజన్ ఆంధ్ర):**



గుండాల మండలంలోని మరిపడిగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్త ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా కొండబోయిన నరసయ్య, ఉపాధ్యక్షులుగా బోయిన సోమయ్య, పానుగంటి గంగాధర్, కార్యదర్శిగా బోయినీ అశోక్, ప్రధాన కార్యదర్శిగా అనంతుల రాజు, కోశాధి కారిగా లింగంపల్లి పెద్ద పరుశరాములు, సోషల్ మీడియా కన్వీనర్‌గా బోయిని రాజశేఖర్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా సింగారం సోమల్లు, వల్లాల దశరథ, పానుగంటి నరేష్, చంద్రగిరి ఉప్పలయ్య, భోయినీ అయిలయ్య, కొండబోయిన చిన్న నరసయ్య, అనంతుల రాములు, వనం యాదగిరి, గూడెపూ ఆంజనేయులు, ఇంద్రాల యాకన్న బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్త మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో నూతన కమిటీ చురుకుగా పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి, పార్టీ విస్తరణే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడెపూ కుమార్, కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు. మరిపడిగలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ఈ కమిటీ కృషి చేస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా

**దేవరకొండ, జూన్ 29 (విజన్ ఆంధ్ర):**




కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దేవరకొండ పట్టణంలోని మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ,రెండో పిఆర్సి అమలు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ పరిధిలో పనిచేసే కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని, లేని ఎడలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు శీ.యాదగిరి, మున్సిపల్ యూనియన్ నాయకులు పొట్ట తారమ్మ, అంకూరి బిక్షపతి. పొట్ట ముత్తమ్మ, కాటవోని యాదయ్య, సాయికుమార్. అంకూరి ప్రశాంత్. సురేష్, మహేష్ బక్కయ్య, లక్ష్మయ్య, విజయలక్ష్మి, దుర్గమ్మ, రుద్రమ్మ, అరవింద, సుజన, ఇందిరమ్మ, రేణుక, జయమ్మ, మారతమ్మ, సుశీల, విమల, సుమలత, రాజమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన మునిసిపల్ పార్కు స్థలాన్ని కాపాడండి

**భువనగిరి, జూన్ 29 (విజన్ ఆంధ్ర):**




భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపాల్ సాధారణ సమావేశంలో 22వ వార్డ్ కౌన్సిలర్ జాలింగం విగ్నేష్ మాట్లాడుతూ సుమారు 5 కోట్ల విలువ చేసే మునిసిపల్ పార్కు స్థలం కబ్జాకు గురైందని, వెంటనే విచారణ జరిపి నకిలీ దస్తావేజులను రద్దుచేసి పార్కు స్థలాన్ని కాపాడాలని, గౌరవ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్కు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నారని కానీ ఈ సమస్య వల్ల అది ఆగిపోతుందని, కమిషనరు మరియు చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ గార్లకు లేఖ ఇవ్వడం జరిగింది. అలాగే 22, 23 వ వార్డులకి సంబంధించిన ఓంకార్ యూత్ బిల్డింగ్ మరియు బాబు జగ్జీవన్ రాం భవనం రిపేర్లకు నిధులు ఈ సమావేశంలో కూడా మంజూరు చేయక పోవడం బాధాకరమని వెంటనే వాటిని మంజూరు చేయాలనీ కోరడం జరిగింది అని తెలిపారు. దానితో పాటు నూతన డ్రైన్ నిర్మాణం, లో వోల్టేజి సమస్య పరిష్కారం కోసం కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు పలు సమస్యల పరిష్కారానికి నిధులు కోరడం జరిగిందని తెలిపారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**వలిగొండ, జూన్ 29 (విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి అనుబంధ దేవాలయమైన.శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉ.8 గంటలకు అంకురార్పణ హోమం. మ. 12 గంటలకు ధ్వజరోహణం గరుడ ముద్ద. రా 8 గంటలకు ఎదుర్కోలు మహోత్సవం.రా 8:30 నిమిషములకు. శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని. ఈ కళ్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందగలరని. ఆలయ ఈవో కొత్తపల్లి వెంకటయ్య కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరకంటి కలమ్మ యాదయ్య ఉప సర్పంచ్ పోలేమేని మమత లింగస్వామి శ్రీ మత్స్యగిరిగుట్ట మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి మాజీ సర్పంచ్ కొత్త నరసింహ పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం గ్రామ పెద్దలు అర్చకులు సిబ్బందిపాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధతో ఏరువాక పౌర్ణమి వేడుకలు

**నడిగూడెం, జూన్ 29 (విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని కరివిరాల అవాస గ్రామం వెంకట్రాంపురంలో సోమవారం ఏరువాక పౌర్ణమి వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా రైతులు సాంప్రదాయబద్ధంగా నాగలి కట్టి, తొలకరి దుక్కి దున్నారు.ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో గోపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో కష్టపడుతున్న పలువురు రైతులను ఫౌండేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మ, వార్డు సభ్యురాలు కైగూరి శాంతమ్మ, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొలుగూరి గోపయ్య పాల్గొన్నారు. అలాగే రైతులు వెంకటాచారి, రాఘ వయ్య, పసణాల నాగయ్య, చిత్తలూరి శ్రీనివాసరావు, ధనియాకుల కృష్ణ మూర్తి, కైగురి మల్లయ్య, లింగయ్య, లక్ష్మయ్య, భద్రయ్య, సైదయ్య, రాంబాబు, గురవయ్య పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## నరకప్రాయంగా మారిన వీధి పాఠశాల విద్యార్థుల, ప్రజల అవస్థలు

? నడిగూడెం, జూన్ 29 (విజన్ ఆంధ్ర):



ఇటీవల కురిసిన వర్షాలకు మండల పరిధిలో గల పాఠశాలకు వెళ్లే వీధి అధ్వాన్నంగా తయారు అయింది, అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యానికి ఈ వీధే నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. వీధంతా లోతు బురదగా మారి, రాక పోకలకు అంతరాయం కలిగిస్తుంది.ముఖ్యంగా ఈ వీధి గుండా ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లే చిన్న పిల్లలు, విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బురదలో కాళ్లు దిగబడి పోతుండటంతో నడవలేక ఇబ్బంది పడుతున్నారు. జారిపడుతూ బూట్లు, యూనిఫామ్‌లు బురదమయం అవుతుండటంతో పిల్లలు పాఠశాలలకు వెళ్లడానికే జంకుతున్నారు. చిన్న పిల్లలను ఎత్తుకుని బడికి తీసుకెళ్లాల్సి వస్తోందని అడుగు తీసి అడుగు వేసేలోపు ఎటు జారుతుందో అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా బురద నిలవడం వలన లోతుగా గుంతలు పడి ద్విచక్ర వాహనదా రులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని వీధి ప్రజలు అంటున్నారు, వీధి ఇరువైపులా నీరు నిలిచిపోవడంతో దోమలు చేరి అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వీధివాసులు భయాందోళనలు చెందుతున్నారు. మురుగునీరు నిల్వ ఉండటంతో అటుగా వెళ్లే పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. పిల్లలు బడికి వెళ్లడానికి, నిత్యావసరాల కోసం వీధి ప్రజలు బయటకు రావడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే ఈ వీధికిశాశ్వతమరమ్మతులు (సిమెంట్‌రోడ్డు) నిర్మించిరాకపోకలను పునరు ద్ధరించాలని స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఓటర్ లిస్ట్ సవరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బిఎల్ఏ మంచాల రవికుమార్

బీబీనగర్, జూన్ 29 (విజన్ ఆంధ్ర)



భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక విస్తృత సవరణ (సార్) కార్యక్రమంలో భాగంగా నేడు బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ గ్రామంలో స్థానిక 127 వ బూత్ లో బి ఓ ఎల్ మంచాల బాలమణి, ఎస్ ఐ ఆర్ క్లస్టర్ ఇంచార్జ్ ఆదిత్య తో కలిసి జాబితా పత్రాల గురించి ఓటర్లకు వివరిస్తూ ఎస్ ఐ ఆర్ ఎమురేషన్ పేపర్ లను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ నవ్య శృతి అరవింద్, గ్రామ ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్, మరియు బిఆర్ఎస్ పార్టీ బి ఎల్ ఏ మంచాల రవికుమార్.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్ పంచాయతీ కార్యదర్శి జి రామకిషన్, అంగన్వాడి టీచర్ బాలమణి ఎమ్మార్వో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కాల్వ పూడికతీత

వలిగొండ, జూన్ 29 (విజన్ ఆంధ్ర)



మండల పరిధిలోని వేములకొండ గ్రామ ప్రజల సహకారంతో సర్పంచ్ ఏర్పుల వెంకటేశం ఆధ్వర్యంలో చెరువు కాలువ పూడికతీత నిర్వహించారు.గ్రామంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగునీరు అందించడానికి కృషి చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు.గ్రామ రైతులకు సాగు నీరు అందించడానికి ప్రజల సహకారంతో కృషి చేస్తున్న సర్పంచ్, పాలకవర్గాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్ వార్డు సభ్యులు కట్ట జ్యోతి అశోక్,అంబటి గిరిబాబు,ఏర్పుల పద్మ యాదయ్య,కాడిగళ్ల రామనర్సింహ,ఇంజమూరి శ్రీను, పులిపలుపుల అండాలు మల్లేశం,బత్తుల సువర్ణ మల్లేష్,సలబద్రి అభినయ్,మాదుగుల స్వర్ణలత శేఖర్ నాయకులు పులిపలుపుల రాములు మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్ నాయకులు ఏనుగుల నర్సింహ, ఏర్పుల గంగయ్య,పట్టేటి జగన్,సాధుల యాదయ్య పాల్గొన్నారు.

## సీతారాంపురంలో కాంగ్రెస్ గ్రామశాఖ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

గుండాల, జూన్ 29 (విజన్ ఆంధ్ర):



గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో భారత జాతీయ కాంగ్రెస్ నూతన గ్రామశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వ విప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు.గ్రామశాఖ అధ్యక్షుడు: బోరం వెంక ట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు: మొగిలిపాక రామ్ నరసయ్య, ప్రధాన కార్యదర్శి: కాళి మల్లేష్, కార్యదర్శి: పాలడుగు వామన, కోశాధికారి: మచ్చ శేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు: చెన్నూరి గోపికృష్ణ, ఉపాధ్యక్షుడు: మలిపెద్ది శంశీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి: జోగు అనిల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు: మదన్మోహన్ మల్లెపాక, బీసీ సెల్ అధ్యక్షుడు: జోగు శ్రీశైలం, సోషల్ మీడియా కన్వీనర్: పాలడుగు కృష్ణ, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా మాట్లాడుతూ, నూతన కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండాలని కోరారు. పార్టీ విజయానికి కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## చేనేత సహకార సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

యాదాద్రి భువనగిరి బ్యూరో, జూన్ 29 విజన్ ఆంధ్ర

యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత సహకార సంఘాలకు, చేనేత కార్మికులకు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఆధ్వర్యంలో సహకార సంఘాలకు ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో (37) చేనేత/ సిల్క్ సహకార సంఘాలు మరియు (4) మరమగ్గ సహకార సంఘాలకు , మొత్తంగా (41) చేనేత మరియు మరమగ్గ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ఎన్నికల అథారిటీ యాదాద్రి జిల్లా, మేడ్చల్ మల్కాజిగిరి మరియు రంగారెడ్డి జిల్లా సహకార శాఖలలో, వివిధ హోదాలలో పనిచేసే అధికారులను ఎన్నికల అధికారులుగా నియమించడం జరిగిందని అన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలషెడ్యూల్ ప్రకారం29న సంబంధిత చేనేత సహకార సంఘాలలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రదర్శించబడుతుందని జులై 2 నుండి 4 వరకు సభ్యుల నుండి నామినేషన్ల స్వీకరణ, 5న నామినేషన్ల పరిశీలన, 6న నామినేషన్ల ఉపసంహరణ,10న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అదే రోజు ఫలితాలు ప్రకటించబడతాయని తెలిపారు. అనంతరం సంబంధిత చేనేత సహకార సంఘాల మేనేజింగ్ కమిటీల ఎన్నిక చేయబడతాయని అన్నారు. చేనేత మరియు మరమగ్గ సహకార ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలు ఎన్నికల నోటిఫికేషన్ నందు పొందుపరచడం జరిగిందని ఇట్టి నోటిఫికేషన్ ను సంబంధిత ఎన్నికల అధికారులు ఆయా సహకార సంఘాల నోటీసు బోర్డుపై మరియు సంబంధిత సంఘ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని,కావున చేనేత మరియు మరమగ్గ సహకార సంఘాల బాధ్యులు ఎన్నికల అధికారులకు సహకరించి మీ సంఘాలకు జరిగే ఎన్నికలను సజావుగా జరిగే విధంగా సహకరించాలని కోరారు.

## విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నాగార్జునసాగర్,జూన్ 29 (విజన్ ఆంధ్ర):

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం,వెల్మాగూడెం 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పెద్దవూర టౌన్ ఫీడర్ సప్లైకు జూన్30 మంగళ వారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది.వెల్మాగూడెం విద్యుత్ సబ్ స్టేషన్‌లో పరిధిలో ఉదయం 09గంటల నుండి మధ్యాహ్నం 01గంటల వరకు సోలార్ కొత్త లైన్ కోసం పనులు ఉండడంతో మంగళ వారం కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు నిలిపి వేస్తామని మండల విద్యుత్ ఏఈ జానయ్య వెల్లడించారు.కాబట్టి రైతులు,గృహ, వాణిజ్య వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించగలరని మండల విద్యుత్ ఏఈ జానయ్య కోరారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఘన సన్మానం

నడిగూడెం, జూన్ 29 (విజన్ ఆంధ్ర):



మండలం లో సిరిపురం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను గ్రామస్థులు, కూలీలు ఘనంగా సన్మానించారు.గత తొమ్మిది సంవత్సరాలుగా ఉపాధి హామీ కూలీలకు అండగా నిలుస్తూ, ఆయన అందించిన నిరంతర సేవలకు గాను ఈ సత్కారం చేసారు. ఫీల్డ్ అసిస్టెంట్ సాధించిన ముఖ్య విజయాలు,ఎలాంటి అవినీతికి తావు లేకుండా, పారదర్శకంగా కూలీలందరికీ సక్రమంగా పనులు కల్పించారు. మొబైల్ యాప్ ద్వారా కూలీల హాజరును, పని కొలతలను ఎప్పటికప్పుడు ఖచ్చితంగా నమోదు చేశారు. కూలీల కష్టానికి తగిన ప్రతిఫలం, వేతనాలు సకాలంలో వారి ఖాతాల్లో జమ అయ్యేలా ప్రత్యేక కృషి చేశారు.గత తొమ్మిదేళ్లుగా కూలీల సంక్షేమమే ధ్యేయంగా, నిబద్ధతతో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్ సేవలు అందరికీ ఆదర్శనీయం.?ఫీల్డ్ అసిస్టెంట్ కృషిని ప్రశంసిస్తూ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ మేట్లు, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంతోషాన్ని పంచుకున్నారు.

## దివ్యాంగుల పునరావాస కేంద్రానికి ఆటో బహుకరణ

### వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29 విజన్ ఆంధ్ర



జిల్లా కేంద్రంలోని యాదగిరిగుట్ట మండలంలో ఉన్న దివ్యాంగుల పునరావాస కేంద్రానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో, రాశీఖవిఎ టశీతీ సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పువర్టీ సౌజన్యంతో ప్రత్యేకంగా అందించిన ఆటో వాహనాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించడంలో ఈ ఆటో వాహనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అదనపు డీఆర్‌డీఓ డిపి ఏం యు ఎస్ ఏపిఎం జిల్లా సమాఖ్య ఓబీ సభ్యులు, ఏపీఎంలు, ఎన్ ఎస్ సి సి కార్యకలాపాల సిబ్బంది, ఆయాలు, దివ్యాంగుల పిల్లలు, వారి తల్లిదండ్రులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సహకార వారోత్సవాలకు శ్రీకారం

గుండాల, జూన్ 29 (విజన్ ఆంధ్ర):

గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో) ఆవరణలో సోమవారం సహకార వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఒక ప్రత్యేక కార్యక్రమం చేపట్టి ప్రజల్లో సహకార సంఘాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, నూతన సభ్యత్వ నమోదు, సహకార బ్యాంకుల ప్రాధాన్యంపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.సహకార బ్యాంకు అభివృద్ధి కోసం ప్రతి రైతు రూ.2,000 చొప్పున వాటా చెల్లిస్తే, ప్రభుత్వం కూడా అదనంగా రూ.2,000 అందజేస్తుందని వివరించారు. రైతుల సహకారంతో సమీకరించే నిధులు బ్యాంకు వ్యాపార విస్తరణకు ఉపయోగపడతాయని, ఆ ద్వారా వచ్చే లాభాలు డిపాజిట్ చేసిన రైతులకే చెందే విధంగా చర్యలు ఉంటాయని తెలిపారు.అనంతరం సహకార స్ఫూర్తిని చాటుతూ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాచిల్ల సర్పంచ్ మహేష్, జంపాల కొమురయ్య, కుంచాల అంజిరెడ్డి, సీఈఓ నాగయ్య, హనుమంతు, సోమన్న, మంగ, రేణుక,సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు

పాలకవీడు, జూన్ 29 (విజన్ ఆంధ్ర)



ముఖ్యమంత్రి స్థాయిలో రేవంత్ రెడ్డి చాలా నీచంగా దుర్మార్గంగా మాట్లాడం చాలా సిగ్గుచేటు అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు సోమవారం పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని ప్రారంభోత్సవాల కార్యక్రమానికి వచ్చి వేదిక మీద మా బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత ప్రస్తుత సూర్యాపేట శాసనసభ్యులు గుంతకల్ల జగదీశ్ రెడ్డి మీద చాలా నీచంగా మాట్లాడడం చాలా సిగ్గుచేటు అని అన్నారు రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కేవలం ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని చెప్పి పోరాడుతున్న మా బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద అర్ధరహితంగా అసభ్య పదజాలంతో మాట్లాడడం రాష్ట్ర ప్రజలందరూ కూడా గుర్తిస్తున్నారని చెప్పి మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రేవంత్ రెడ్డి 2023 డిసెంబర్ శాసన సభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన దొంగ హామీలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాలను కట్టబెట్టినా కూడా సూర్యాపేట నియోజకవర్గంలో మాత్రం జగదీశ్ రెడ్డివరుసగా మూడుసార్లు గెలవడం జరిగింది అంటే జగదీష్ రెడ్డి స్థాయి ఏందో ఒక్కసారి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు 2018 ఎన్నికల్లో కొడంగల్ లో రేవంత్ రెడ్డి ఓడిపోయినారు శాసనసభ్యుడిగా కానీ సూర్యాపేటలో జగదీశ్ రెడ్డి గెలిచిన సంగతి రేవంత్ రెడ్డి మర్చిపోయినట్టున్నారు ఒక్కసారి యాది చేసుకోవాలని గుర్తు చేశారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఆయన భాషను మార్చుకోకపోతే తప్పకుండా మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు లక్షలాదిగా సీఎం క్యాంప్ ఆఫీస్ ని ముట్టడించైనా సరే మీ అహంకార మెడలు వంచి తీరుతామని హెచ్చరించారుకార్యక్రమంలో కొండల్, శ్రీను, వీరబాబు, నాగేశ్వరరావు, శ్రీను, సిద్దు, మల్లికార్జున్, నరేందర్, సాయి వినయ్, సందీప్, సాయి, అఖిల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎడమ. కుడి కాల్వకు నీటి విడుదల చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, జూన్ 29 (విజన్ ఆంధ్ర)



కేతేపల్లి మండలంలోని మూసీ ప్రాజెక్టు వద్ద ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి ఎడమ, కుడి కాల్వ ద్వారా సాగు నీటిని దిగువకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విడుదల చేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యేమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నాం.రైతులు ఇబ్బందులు పడకుండా సాగునీటిని సమయా నికి అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మూసీ ప్రాజెక్టు నీటితో వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతగ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, పేదల జీవనోపాధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నాం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో. సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మందడి వెంకట్రాంరెడ్డి కేతపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎడ్ల ప్రవీణ్ మాజీ కేతపల్లి ఎంపీపీ పెరుమళ్ళ శేఖర్ మాజీ కాంగ్రెస్ పార్టీ కేతపల్లి మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాసు యాదవ్ మాజీ జెడ్పిటిసి కోట మల్లికార్జున రావు మాజీ మూసినీటి సంఘం చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి పూర్ణచంద్రరావు బడుగుల నరేందర్ సర్పంచ్ ఎరుపుల రాజు మున్నా అశోక్ కత్తుల వీరు కేతపల్లి సర్పంచ్ జాన్ రెడ్డి సుమన్ రెడ్డి బొప్పారం సర్పంచ్ రాములు మట్టి సాల్మన్ అంజన్ కుమార్ యాదవ్ ఫణి యాదవ్ మూసి ప్రాజెక్ట్ ఈఈ యాదగిరి డిఈ రమేష్ ఏఈఈ మధు ఏఈఈ ఉమా మహేష్ ఏఈ హరి వర్క్ ఇన్స్పెక్టర్ జానయ్య అఖిల్ నంద నవీన్ నాని కృష్ణయ్య అధికారులు రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలంటూ కలెక్టర్ కు వినతి

మిర్యాలగూడ, జూన్ 29 (విజన్ ఆంధ్ర ):



నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఖాళీగా ఉన్నటువంటి నైట్ వాచ్మెన్, కుక్, కమాటి పోస్టులకు సిబ్బందిని తక్షణమే నియమించాలని ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ డిడి పై చర్యలు చేపట్టాలంటూ సోమవారం బీసీ విద్యార్థి సంఘం, బీసీ రాజ్యాధికార సమితి మరియు మాల మహానాడు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ లు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో నైట్ వాచ్మెన్ లేక విద్యార్థులకు సెక్యూరిటీ లేకపోవడం వల్ల విద్యార్థులు ఎవరు కూడా రాత్రి వేళలో హాస్టలల్లో లేకుండా ఉండడం వల్ల హాస్టళ్లు వెలవెలబోతున్నాయన్నారు .ఇట్టి విషయంపై జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కి ఎన్నిసార్లు చెప్పినా కూడా నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా అనేక హాస్టల్లో కుక్, కమాటి సిబ్బంది ఖాళీగా ఉండటం వలన పరిశుభ్రత లేక, దుర్వాసన వెదజల్లుతుందన్నారు. దీనివల్ల విద్యార్థులు హాస్టల్లో ఉండలేకపోతున్నారన్నారు. హాస్టల్లో రిజిస్టర్లలో పేరుకి 90 మంది విద్యార్థులు ఉంటున్న నైట్ వాచ్మెన్ లేకపోవడం వల్ల విద్యార్థులకు సరైన సెక్యూరిటీ ఉండక విద్యార్థులు హాస్టల్లో ఉండకుండా ఇండ్లకే పరిమితం అవుతున్నారన్నారు . ఇట్టి విషయంపై కలెక్టర్ స్పందించి తక్షణమే సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ సిబ్బందిని తక్షణమే భర్తీ చేయాలని, విద్యార్థులకు రాత్రివేళలో రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైరం లక్ష్మీనారాయణ, సైదానాయక్, మధు, పవన్, రాజేష్ పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29 విజన్ ఆంధ్ర



కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో సోమవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ స్పెషల్ ఆఫీసర్స్ తో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా విద్యశాఖ అధికారి బిక్షపతి తో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్. మాట్లాడుతూ పాఠశాలలల్లో ఇంకా పూర్తికాని పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ, మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థినులకు పరిశుభ్రమైన, సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారం అందించాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, కాంపౌండ్ వాల్స్, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల పరిధిలో వీధి కుక్కలను లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. పనులలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల ప్రత్యేక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 29 ( విజన్ ఆంధ్ర ):



మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). సోమవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ మహాలక్ష్మీ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదా యాలకు ఆలయాలు ప్రతీక లని అన్నారు. మానవుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి, సక్రమమైన మార్గంలో ధర్మబద్ధంగా నడిచేందుకు దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తా యని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వై చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు నూకల కవిత, బూడిద సైదులు, దేశిడి శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## పెన్షనర్లకు సామూహిక జన్మదిన వేడుకలు

మునగాల జూన్29 (విజన్ ఆంధ్ర)



మునగాల మండల కేంద్రంలో పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్లకు సామూహిక జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మునగాల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు శాఖమూరి అప్పారావు, కార్యదర్శి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జూన్ నెలలో జన్మదినం ఉన్న పెన్షనర్లు ఎల్. తులిశమ్మ, గోపాల్ రెడ్డి, రామిరెడ్డి, ఖాజా మొయినుద్దీన్, సంజీవరావు లను ఒకేచోట చేర్చి, వారందరికీ ఒకేసారి శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా పెన్షనర్లతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధాప్యంలోనూ సంతోషంగా, ఆనందంగా జీవించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని సంఘం నాయకులు పేర్కొన్నారు. పెన్షనర్ల మధ్య స్నేహభావం, ఐక్యత పెంపొందించడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెన్షనర్లు మాట్లాడుతూ, తమకు ఈ విధంగా గుర్తింపు ఇవ్వడం ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఒంటరితనాన్ని దూరం చేసి, అందరినీ ఒక కుటుంబంగా కలిపే ఈ కార్యక్రమశీ ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కృష్ణయ్య, డి.శ్రీనివాసరావు,ఓరుగంటి రవి, పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.

## నా భూమిని బలవంతంగా అగ్రిమెంట్ చేసుకున్నారు

### అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలి

సూర్యాపేట జూన్ 29:(విజన్ ఆంధ్ర)



తన భూమిని బలవంతంగా అగ్రిమెంట్ చేసుకున్నారని అధికారులు స్పందించి నా భూమిని ఎవరికి పట్టా చేయకుండా చూడాలని మోతె మండలం హుస్సేనబాద గ్రామానికి చెందిన రెబ్బ సూరయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం తన ఇద్దరు చిన్నారులతో కలసి కలెక్టర్ కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సీరికొండ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 210, 255లో తనకు పట్టా అయిన భూమిని తన చెల్లి బావలు తనను కొట్టి బెదిరింపులకు గురి చేసి అక్రమంగా బాండ్ పేపర్ పై అగ్రిమెంట్ చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం తనతో బలవంతంగా రిజిస్ట్రేసన్ చేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తనకు ఇద్దరు చిన్నారి ఆడపిల్లలు ఉన్నారని అధికారులు స్పందించి నా భూమి ఎవరికి రిజిస్ట్రేషన్ కాకుండా చూసి న్యాయం చేయాల్సిందిగా కోరారు.

## జగదీష్ రెడ్డిపై సీఎం వ్యాఖ్యలు సరికాదు

## బడుగుల లింగయ్య యాదవ్

**సూర్యాపేట, జూన్ 29 (విజన్ ఆంధ్ర)**



నల్లగొండ సభలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. బడుగుల మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు. బూతుపురాణాలతో సీఎం హోదాను దిగజార్చుతున్నారు. ఉమ్మడి జిల్లా రూపురేఖలు మార్చిన ఘనత మా జగదీష్ రెడ్డిది అని అన్నారు. కేసీఆర్ హయాంలో పదేండ్లు మంత్రిగా జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తుంది. కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏందో చెప్తారా? సీఎం హోదాలో రేవంత్ రెడ్డి రెండుసార్లు వచ్చి ఏమన్నా ఇచ్చిండా? పదేండ్లు మంత్రిగా జగదీష్ రెడ్డి ఏం చేసిండో గంటల తరబడి చెబుతాం. కాంగ్రెస్‌వాళ్లు చేసిన అభివృద్ధి ఒక్కటన్నా చెప్పగలరా..?అని ప్రశ్నించారు. పేమెంట్ ముఖ్యమంత్రి మా అభివృద్ధి నాయకుడిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. బూతుపురాణాల రేవంత్ మాటలకు ప్రజలు చీదరించుకుంటున్నారు. ఖబర్దార్ రేవంత్.. నోరు అదుపులో పెట్టుకో మరోమారు మా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోం. మా నాయకుల మీద ఏడుపు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టు అని బడుగుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైవి, అన్నపూర్ణ, మారిపెద్ది శ్రీనివాస్, పుట్టా కిషోర్, ఉప్పల ఆనంద్, జీడి బిక్షం, నెమ్మాది బిక్షం, అనిల్ రెడ్డి, నర్సింహా రావు, బైరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇక సూర్యాపేట సర్వోత్తమ్ రెడ్డి దే..

**సూర్యాపేట జూన్ 29:(విజన్ ఆంధ్ర)**



గత ఎన్నికల్లో మా రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు సర్వోత్తమ్ రెడ్డి ఇంత చురుకుగా ఉంటే సూర్యాపేట మిస్ అయ్యేది కాదని ఈసారి బుల్లెట్ దిగుద్దని ఇక సూర్యాపేట మిస్ కాదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దామన్న తనయుడు సర్వోత్తమ్ రెడ్డి గురించి మాట్లాడారు. దామన్న అమరత్వం పొందే వరకు ఆయన వ్యక్తిత్వాన్ని దగ్గర నుంచి చూసిన నాయకుల్లో నేను ఒకడినని దామన్నను దూరం నుంచి చూసి పులి అని భయపడేదని కానీ దగ్గర నుంచి చూస్తేనే దామన్నకు ప్రజల పట్ల ఉన్న అంకితబావం తెలిసిందన్నారు. తనను నమ్మిన ప్రజల కోసం వందలాది ఎకరాల భూమిని, ఆస్తులను దారపోసిన ఏకైక కాంగ్రెస్ నాయకుడు దామోదర్ రెడ్డి అన్నారు. దామన్న బాటలోనే ఆయన తనయుడు సర్వోత్తమ్ రెడ్డి ప్రజలకు సేవ చేస్తానని నాన్న ఆశయాలను ముందుకు తీసుకు పోతానని ప్రజలకు అండగా ఉంటానని మీ ముందుకు వస్తున్నాడన్నారు. విజ్ఞానవంతుడు మీ కోసం నిలబడే కమిట్ మెంట్ ఉన్న వ్యక్తి సర్వోత్తమ్ రెడ్డి అని అవినీతి రహిత పాలన అందించాలనే ఆలోచనతో వస్తున్న ఇలాంటి నాయకుడికి మనమంతా అండగా ఉండాలన్నారు. సర్వోత్తమ్ రెడ్డికి ఇప్పటికే ఉత్తమన్న అండ దండ మెండుగా ఉందని ఉత్తమన్న నాయకత్వంలో ముందుకు పోతుండని మా అన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి చాలా చక్కగా పని చేసుకుంటూ పోతుండనే అభిప్రాయం ఉందన్నారు. మంత్రుల అండదండలు సర్వోత్తమ్ రెడ్డి కి ఉన్నాయని ప్రజలంతా సర్వోత్తమరెడ్డిని ఆదరించి వెంట నడవాలని పిలుపునిచ్చారు.

## మూడు రెట్లు కి పైగా పెరిగిన

## భీమ్ పేమెంట్స్ యాప్ లావాదేవీలు

**నల్గొండ, జూన్ 29 (విజన్ ఆంధ్ర ) :**



నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ బీఎస్ఎల్) నుంచి వచ్చిన భీమ్ పేమెంట్స్ యాప్ గత 12 నెలల్లో బలమైన వృద్ధిని నమోదు చేసింది. ఈ సందర్భంగా ఎన్పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్బీఎస్ఎల్) మేనేజింగ్ డైరెక్టర్ లలిత నటరాజ్ మాట్లాడుతూ జూన్ 2025 నుండి మే 2026 వరకు ఈ యాప్‌లో జరిగిన లావాదేవీల పరిమాణం మూడు రెట్లకు పైగా పెరిగిందని, యాప్‌లో నెలవారీ లావాదేవీల సంఖ్య జూన్ 2025లో 7.964 కోట్ల (79.64 మిలియన్లు) నుండి మే 2026 నాటికి 24.4 కోట్ల (244 మిలియన్లు) లావాదేవీలకు పెరిగిందన్నారు. మే 2026లో ఈ వేదిక ద్వారా మొత్తం రూ. 26,952 కోట్ల విలువైన లావాదేవీలు ప్రాసెస్ చేయబడ్డాయి. ఇది దేశవ్యాప్తంగా రోజువారీ చెల్లింపుల కోసం డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరుగుతున్న దా నికి నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు. తెలంగాణలో భీమ్ పేమెంట్స్ యాప్ వృద్ధి దేశవ్యాప్తంగా కనిపిస్తున్న ధోరణిని ప్రతిబింబిస్తోందన్నారు. జూన్ 2025 నుండి మే 2026 వరకు లావాదేవీల పరిమాణం మూడు రెట్లు పెరిగింది. మే 2026లో రాష్ట్రంలో ఈ వేదికపై జరిగిన వ్యాపారుల (మర్చంట్) లావాదేవీలలో కిరాణా సరుకుల విభాగం 23.9 శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఫుడ్ అవుట్‌లెట్లు 18.1 శాతం మరియు క్విక్ కామర్స్ 11.6 శాతం వాటా సాధించాయన్నారు. ఇతర ముఖ్యమైన విభాగాల్లో డెయిరీ మరియు బేకరీలు (3.2శాతం), ఇంధన కేంద్రాలు (2.8 శాతం ), ఈ-కామర్స్ (2.2 శాతం ), మరియు ప్రభుత్వ సేవలు (2.0 శాతం) ఉన్నాయని, ఇవి రోజువారీ ఖర్చుల్లో డిజిటల్ చెల్లింపుల ప్రాధాన్యం మరింత పెరుగుతున్నదాన్ని సూచిస్తున్నాయన్నారు. అలాగే, రాష్ట్రంలో యూపీఐ లైట్ మరియు రూపే క్రెడిట్ కార్డ్ ఆన్ యూపీఐ వంటి వినూత్న చెల్లింపు సౌకర్యాల వినియోగం కూడా పెరుగుతోందని, ఇది వినియోగదారులు మరింత సులభమైన, నిరంతరాయమైన మరియు క్రెడిట్ ఆధారిత చెల్లింపు ఎంపికలను ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారని సూచిస్తోందన్నారు. తెలంగాణలో భీమ్ పేమెంట్స్ యాప్ సాధించిన బలమైన వృద్ధి, డిజిటల్ చెల్లింపులు ప్రజల రోజువారీ జీవితంలో మరింతగా భాగమవుతున్నాయనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ముఖ్యంగా, కిరాణా సరుకులు, ఫుడ్ అవుట్‌లెట్లు మరియు క్విక్ కామర్స్ వంటి విభాగాల్లో జరుగుతున్న లావాదేవీలు ఈ వృద్ధికి ప్రధాన కారణంగా ఉండటం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. ఇది సాధారణ రోజువారీ ఖర్చుల కోసం డిజిటల్ చెల్లింపుల వైపు వినియోగదారులు మరింతగా మొగ్గు చూపుతున్నారని సూచిస్తోంది. వినియోగదారులు మరింత సౌకర్యవంతమైన చెల్లింపు అనుభవాలను స్వీకరిస్తున్న ఈ సమయంలో, ప్రతి ఒక్కరికీ సులభమైన, నిరంతరాయమైన, అందుబాటులో ఉండే పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై మేము దృష్టి సారిస్తున్నాము" అని తెలిపారు.

## కొండేటి నర్సిరెడ్డికి నివాళులర్పించిన

## రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**పెన్ పహాడ్, జూన్ 29 ( విజన్ ఆంధ్ర):**



మండలంలోని దోసపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండేటి బిక్షం రెడ్డి తండ్రి కొండేటి నర్సిరెడ్డి దశదిన కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పెన్ పహాడ్ మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కొండేటి నర్సిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కొండేటి బిక్షం రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎం దామోదర్ రెడ్డి, సర్పంచులు అనుముల పూరి నాగయ్య, మామిడి శ్రీనివాస్, జి.స్వర్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు సద్దల నగేష్ గౌడ్, గజ్జల సైదిరెడ్డి, ఒగ్గు దేవయ్య , నారాయణ కృష్ణారెడ్డి, నారాయణ ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గద్దల నాగరాజు, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, షేక్ జామియా, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

## అల్పాహార పంపిణీ ప్రారంభం

**కల్మలచెరువు, జూన్ 29 విజన్ ఆంధ్ర**



గరిడేపల్లి మండల పరిధిలోని కనుమలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విద్యార్థులకు నెల రోజుల పాటు ప్రతిరోజు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ వార్డు సభ్యుడు ఏవీ రెడ్డి నెల రోజుల పాటు అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని అన్నారు. తదుపరి నెలలో మాజీ సర్పంచ్ కుకూనూరి అంజయ్య, ఆ తర్వాత నెలలో 1988--89 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. వారి సేవలను పాఠశాల తరపున అభినందించారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను, ఏఏపీసీ చైర్‌పర్సన్ పాశం అరుణ, దాత ఏవీ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వేద సాయిచంద్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**గరిడేపల్లి, జూన్ 29 విజన్ ఆంధ్ర:** తెలంగాణ ఉద్యమ గాయకుడు, ప్రముఖ ప్రజా కళాకారుడు వేద సాయిచంద్ వర్ధంతి సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల హక్కుల కోసం పాటనే ఆయుధంగా మలుచుకుని జీవితాంతం పోరాడిన గొప్ప ప్రజా కళాకారుడు సాయిచంద్ అని కొనియాడారు. ఆయన భౌతికంగా దూరమైనప్పటికీ, ఆయన ఆలపించిన ఉద్యమ గీతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా మార్మోగుతూనే ఉంటాయని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తన పాటల ద్వారా ప్రజల్లో రగిలించి, వారి బాధలను తన గళంలో పలికించిన ప్రజా గాయకుడిగా సాయిచంద్ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు గుగులోత్ కృష్ణనాయక్, మాజీ అధికార ప్రతినిధి రామ్ సైదులు, తకెళ్ల నాగార్జున, పాండు నాయక్, తావుర్య నాయక్, నాగరాజు, బరిగేల సైదులు, బరిబోతుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవేందర్ రెడ్డి, సరిత మృత దేహాలకు

## మంత్రి, విప్ ల ఘన నివాళిలు

**నార్కట్ పల్లి, జూన్ 29(విజన్ ఆంధ్ర ):**



చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నార్కట్‌పల్లి మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన దేప సరీత, కసిరెడ్డి దేవేందర్ రెడ్డి మరణించగా వారి మృతదేహాలకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఉపాధి హామీ కూలీల సమక్షంలో షష్టిపూర్తి వేడుక

**చిలుకూరు, జూన్ 29 (విజన్ ఆంధ్ర )**



మండలపరిధిలోని ఆచార్యుల గూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలు వారి పనిని పూర్తి చేసి అదే గ్రూపులో పనిచేస్తున్న 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పుణ్య దంపతులు బేరి తిరుపతయ్య లక్ష్మీ ఈశ్వరమ్మల కు గ్రూప్ సభ్యులు పూలదండలు, శాలువాలు తెప్పించి ఒకరి చేత మరొకరికి పూల దండలువేయించిశాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ బంధుమిత్రులు లేకున్నా వారే తోటి కూలీలు షష్టి పూర్తి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం రద్దు కోరుతూ 3వ రోజు రిలే దీక్ష

**యాదగిరిగుట్ట, జూన్ 29 (విజన్ఆంధ్ర)**



కొండపై వర్తక సంఘాన్ని రద్దు చేసి దుకాణాలను వెంటనే బహిరంగ టెండర్ల ద్వారా కేటాయించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం మూడో రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. కొండపై దుకాణాలను ఏళ్ల తరబడి తక్కువ అద్దెలతో కొందరికే పునరుద్ధరిస్తూ కొత్తవారికి అవకాశం ఇవ్వడం లేదని కమిటీ సభ్యులు ఆరోపించారు. ప్రస్తుతం 114 దుకాణాల కేటాయింపులో పారదర్శకత లేదని, గడువు ముగిసిన వారికి మరోసారి అవ కాశం వ్యతిరేకించారు. వెంటనే టెండర్లు నిర్వహించి స్థానికులకు ప్రాధా న్యం కల్పించాలని, లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. దీక్షలో గ్యాదపాక బాలనర్సయ్య, పసుపునుటి మురళి, కొన్నె సంజీవ, పులగం విజయ్, గౌడ శ్రీశైలం పాల్గొనగా, ధర్మ రెడ్డి గూడెం సర్పంచ్ రాజయ్య, చొల్లేరు మాజీ సర్పంచ్ బీరయ్య, కాటబత్తిని ఆంజనేయులు,కర్రె ప్రవీణ్,సతీష్ బట్ పలువురు స్థానిక నాయకులు మద్దతు తెలిపారు.

## నానో ఎరువుల వినియోగంతో భూసార పరిరక్షణ

**గరిడేపల్లి, జూన్ 29: విజన్ ఆంధ్ర**



గరిడేపల్లి మండలంలోని గారకుంట తండాలో సోమవారం “ఖేత్ బచావో అభియాన్” (నేలలను రక్షించుకుందాం) కార్యక్రమంలో భాగంగా నానో ఎరువులు, నానో యూరియా, నానో డీఏపీ వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేవీకే గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ ఇన్‌చార్జి డి. నరేష్ మాట్లాడుతూ, భూసారాన్ని కాపాడేందుకు సంప్రదాయ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి నానో ఎరువులను ఉపయోగించాలని సూచించారు. అధికంగా రసాయన ఎరువులు వాడ టం వల్ల భూసారం క్షీణిస్తోందని, ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకుని అవసరమైన పోషకాలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. దీంతో సాగు ఖర్చులు తగ్గడంతో పాటు సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుం దని వివరించారు.ఈ సందర్భంగా వాతావరణ మార్పులను తట్టుకునే ఆధునిక, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం గ్రామంలో రెండు నెలల పాటు నిర్వహిం చిన ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి అభి నందించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త ఎ. కిరణ్, ప్రోగ్రామ్ అసిస్టెంట్ ఎన్. సుగంధి, ఇఫ్కో మేనేజర్ ఎ. వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ బానోతు అరుణ, ఉపసర్పంచ్ గౌతమి సుధాకర్, నీల హేమ్లా నాయక్, నరేందర్ నాయక్, సందీప్ నాయక్, బాలు నాయక్, కోటయ్య, ఆర్ఎంపీ డాక్టర్ రంగా నాయక్, శ్రీను నందా, టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు,పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర బెంగళూరు బేకరీ ప్రారంభం

**వలిగొండ, జూన్ 29 (విజన్ ఆంధ్ర)**



వలిగొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నూతనంగా శ్రీ వెంకటేశ్వర బెంగుళూరు బేకరీ షాపును ప్రోపరేటర్ వీకే రంగనాథ్ గిరిజాలు సోమవారం ప్రారంభించారు గత 20 సంవత్సరాలుగా వలిగొండ పట్టణ కేంద్రంలో బేకరీ నడుపుతూ నాణ్యమైన బర్త్ డే కేకులు స్వీట్లు బిస్కెట్లు కూల్ డ్రింక్స్ ఐస్ క్రీములను.ఎగ్ పప్పులు కర్రీ పప్పులు.అన్ని రకాల వస్తువులు సరసమైన ధరలకు మావద్ద లభించునని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కాయసోమయ్య నివాళులు

**రామన్నపేట, జూన్ 29 (విజన్ ఆంధ్ర )**



మండలంలోని మునిపంపుల గ్రామంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాయ సోలయ్య అదివారం రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుకున్నకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, సోలయ్య మృత దేహన్నిసందర్శించి మృత దేహంపై పూలమాలలువేసి ఘనంగా నివాలుళ్ళు ఆర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రాగడా సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి రచ్చ లక్ష్మణ్,ఎండి, అక్రమ్, యాదాసు యాదయ్య, రచ్చరమేష్, పాల్గొన్నారు.

## దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**నూతనకల్, జూన్ 29 (విజన్ ఆంధ్ర)**



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు,స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ వారి ఆధ్వర్యంలో రూ. 2 లక్షలు వెచ్చించి పాఠశాలకు అందించిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని,ఈ సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. విద్యార్థులలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు,దేహ దారుఢ్యానికి ఓపెన్ జిమ్ ఉపయోగపడు తుందని, విద్యార్థులు ఈ జిమ్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు చురుకంటి శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ తాను విద్యనభ్యసించిన పాఠశాల, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని ఎస్సై నాగరాజు కోరగా వెంటనే స్పందించి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు రాములు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, తహసిల్దార్ శ్రీనివాస రావు, ఎంపీడీవో సునీత,బిజిఆర్ విపి విసిరెడ్డి బాలకోటిరెడ్డి,రోటరీ క్లబ్ అధ్యక్షుడు పంగులూరి కళ్యాణ్ లక్ష్మి, చురుకంటి సుమతి, చక్రవర్తి రెడ్డి, ఎస్సై ఆర్ నాగరాజు,ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి,యాస ముత్తారెడ్డి,కాప రవి,బూరెడ్డి సంజీవరెడ్డి విటల్ రెడ్డి,చంద్రారెడ్డి, పాల్గొన్నారు.

## రూ.30 లక్షల నిధులతో గ్రామపంచాయతీ, సంఘ భవనాలకు శంకుస్థాపన

**చింతపల్లి, జూన్ 29 (విజన్ ఆంధ్ర):**



చింతపల్లి మండలం మోదుగుల మల్లేపల్లి గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవనం, సంఘ (వీవో) భవనాలకు సోమవారం శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ ముద్దం మల్లేష్ పాలకవర్గ సభ్యులతో కలిసి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువవుతాయని, స్థానిక పరిపాలన వేగవంతమై ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవనం, రూ.10 లక్షలతో సంఘ భవనం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.గ్రామపంచాయతీ భవనం పూర్తయిన తర్వాత వీధి దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారంలో వేగం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడిగ సైదులు, ఐతపాక జంగయ్య, మద్దెల మహేష్, మాజీ సర్పంచ్ ముద్దం కృష్ణయ్య, గండేటి వెంకటయ్య, గడిగ యాదయ్య, చండూరు అబ్బయ్య, నల్లగంతుల మల్లేష్, ఓయోపల్లి పర్వతాలు, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న హెచ్.ఈ.ఓ ముత్యం రాజు

**కోదాడ, జూన్ 29 (విజన్ ఆంధ్ర):**



కోదాడ డివిజన్ లో ఉద్యాన విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న నల్లగొండ జిల్లా,శాలిగౌరారం మండల పరిధిలోని ఊట్కూరు గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక, సామాజిక సేవకులు, ఉద్యాన విస్తరణ అధికారి “రంగు ముత్యంరాజు” గురుస్వామి ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు.. తమిళనాడు రాష్ట్రం హోసూర్లో ఆసియా అంతర్జాతీయ సాం స్కృతిక అకాడమీ, ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక పరిశోధన విశ్వ విద్యాలయం సంయుక్తంగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేశాయి. ఉద్యా న వనం, ఆధ్యాత్మికత, సామాజిక సేవ రంగాల్లో మూడు దశాబ్దాలుగా అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది. ప్రస్తుతం ఉద్యాన శాఖలో ఉద్యాన విస్తరణ అధికారిగా రైతులకు సేవలం దిస్తూ, అయ్యప్ప గురుస్వామిగా సేవా కార్యమాలు,నిర్వహిస్తున్నారు.

## తల్లిని చంపి ఉరి వేసుకున్న కుమారుడు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 29 విజన్ ఆంధ్ర**





మండలంలోని పెద్ద రావులపల్లి గ్రా మంలో సోమవారం విషాదఘటన చోటు చేసుకుంది. మద్యానికి బానిసైన శ్రీనివాస్ అనే వ్యక్తి తన కన్నతల్లి పోచమ్మను హత్య చేసి, అనంతరం తాను ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం ప్రకారం శ్రీనివాస్ కొంతకాలంగా మద్యానికి బానిసై కుటుంబ సభ్యులతో తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలో తల్లి పోచమ్మతో జరిగిన వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో ఆమెను హత్య చేసినట్లు తెలిసింది. అనంతరం తాను కూడా ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనతో పెద్ద రావులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కలెక్టర్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలి

చిలుకూరు, జూన్ 29 (విజన్ ఆంధ్ర )




సి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో వచ్చే నెల జులై 1 వ తారీఖున తలపెట్టిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిసి పి ఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పత్రిక ప్రకటన ద్వారా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఇండ్లు లేని పేదలకు వెంటనే మంజూరు చేయాలి. అలాగే క్రొత్త పెన్షన్ లు మంజూరు చేయాలని కోరుతూ జరిగే కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

## మూతపడిన పాఠశాలకు చేయూత

### పాలెం తండా ప్రభుత్వ పాఠశాలకు రూ.3 వేల విద్యాసామగ్రి విరాళం

చింతపల్లి, జూన్ 29 విజన్ ఆంధ్ర :



రెండేళ్లుగా విద్యార్థులు లేక మూతపడిన చింతపల్లి మండలం పాలెం తండా ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ఇటీవల పునఃప్రారంభమైంది. ప్రస్తుతం 15 నుంచి 20 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరుతుండటంతో, గతంలో అక్కడ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన పున్రెడ్డి సుధాకర్ రెడ్డి రూ.3 వేల విలువైన నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సంఖ్య మరింత పెరిగితే పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయాన్ని కొనసాగిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేనావత్ లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు సుగుణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నేనావత్ దశరథ్ నాయక్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సారా స్థావరాలపై ఖాకీల మెరుపు దాడి

పెన్‌పహాడ్, జూన్ 29 ( విజన్ ఆంధ్ర):



మండల పరిధిలోని గూడెపుకుంట తండాలో నాటు సారా స్థావరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. నమ్మదగిన సమాచారంతో ఎస్సై గోపికృష్ణ ఆదేశానుసారం పెన్‌పహాడ్ పోలీస్ లు గ్రామంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో నాటు సారా తయారు చేస్తున్న వారిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై కస్తాల గోపికృష్ణ మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నాటు సారాతో పాటు అక్రమ ఇసుక రవాణా, గంజాయి విక్రయాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరిపితే కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. గ్రామాల పరిధిలో ఇలాంటి చట్టవిరుద్ధ పనులు జరుగుతుంటే ప్రజలు నిర్భయంగా పోలీసులకు 6సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎస్సై పిలుపునిచ్చారు.

## విజయవంతంగా టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నడిగూడెం, జూన్ 29 (విజన్ ఆంధ్ర):



మండలంలో తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) మండల సభ్యత్వ నమోదు కార్యక్రమం అత్యంత విజయవంతంగా ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మరియు సంఘ ప్రతినిధులుగా పలువురు బాధ్యులు హాజరై ప్రసంగించారు.జిల్లా ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు,నాగేశ్వరరావు, మండల ప్రతినిధులు జి. రామదాసు, యూటీఎఫ్ అధ్యక్షులు కే. గోపయ్య మండల ప్రధాన కార్యదర్శి, టి. బాబు ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్, శ్రీధర్ కోశాధికారి.?సీనియర్ సభ్యులు ఓంకార్, సుబ్బారావు, అక్కపతి, నరసయ్య, శ్రీను, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల పరిధిలోని యూటీఎఫ్ సభ్యులు మరియు ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంతో, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,ఈ కార్యక్రమాన్ని ఇంతటి విజయవంతం చేయడానికి సహకరించిన, పాల్గొన్న ప్రతి ఒక్క యూటీఎఫ్ సభ్యునికి, ఉపాధ్యాయులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల, జూన్ 29 (విజన్ ఆంధ్ర)



మండల పరిధిలోని నరసింహాగూడెం గ్రామ సర్పంచ్ కుంచెం ఇందిరా - నరసయ్య ల మనవడు, సందీప్-జ్యోతి ల కుమారుడు తనుష్ పుట్టినరోజు సందర్భంగా ముకుందా పురం సమీపంలోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేసి, అక్కడ నివసిస్తున్న వృద్ధులకు రుచికరమైన భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామ 11 వార్డు సభ్యురాలు సోమ పంగు రేణుక మాట్లాడుతూ తనుష్ పుట్టినరోజు సందర్భాన్ని సేవా కార్యక్రమంగా మార్చడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇచ్చారని ప్రశంసించారు శుభకార్యాల పేరుతో డబ్బులువృధాచేయకుండా ఇలా ఆశ్రమ లోని అనాధలకు అన్నదానం కాకము నిర్వహించాలని సూచించారు. అన్నదానం అనంతరం వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తూ తనుష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు విజయమ్మ, జర్నలిస్ట్ సోమపంగు గణేష్, పురుషోత్తం, డివైఎఫ్ఐ నాయకులు సూర్యతేజ, ఉదయ్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

తిరుమలగిరి సాగర్,జూన్ 29 ( విజన్ ఆంధ్ర);



తిరుమలగిరి సాగర్ మండలం లోని శ్రీరాంపురం గ్రామంలో నందు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్,పెన్సిల్ షార్ప్నర్, ఎరైజర్, జామెంట్రీ బాక్స్, పలకలు, టేబుల్ బుక్స్, క్రయాన్స్, స్కేల్స్, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు బుక్స్ సుమారు 6000 రూపాయల సామాగ్రిని అందించిన దాత శ్రీ గజ్జల నాగార్జున రెడ్డి ద్వారా విద్యార్థులకు అందించడం జరిగింది. అదేవిధంగా నాగార్జున రెడ్డి గారికి పాఠశాల తరఫున సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ఫరీద్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని, పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నాగమణి , ఉపాధ్యాయురాలు మల్లీశ్వరి , విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యేష్ఠ పౌర్ణమి వేడుకలు

సంస్థాన్ నారాయణపురం, జూన్ 29 విజన్ ఆంధ్ర.



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో నిజ జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా సోమవారం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శంకరానంద స్వామి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక యజ్ఞం, హోమం, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.అనంతరం విచ్చేసిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆశ్రమం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, భక్తులు భజనలు, నామసంకీర్తనలతో భక్తిరసంలో మునిగిపోయారు.ఈ సందర్భంగా శంకరానంద స్వామి మాట్లాడుతూ, నిజ జ్యేష్ఠ పౌర్ణమి రోజున అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల సకల శుభఫలితాలు కలుగుతా యని తెలిపారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సంతాన సౌభాగ్యాలు ప్రసాదించాలని ప్రత్యేకంగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముగిసిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

### 2,500 మందికి కంటి పరీక్షలు, 1,300 మందికి ఉచిత అద్దాలు, 118 మందికి క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు

చిట్యాల, జూన్ 29 (విజన్ ఆంధ్ర);



గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన నేత్ర వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.ఈ సందర్భంగా స్టేట్ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 2,500 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారందరికీ తగిన వైద్య సలహాలు, సూచనలు అందించామని ఆయన వివరించారు.కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న1,300 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశామని, కంటి పొర అనగా క్యాటరాక్ట్ సమస్యలు ఉన్న 118 మందిని గుర్తించి వారికి పూర్తి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించినట్లు ఆయన వెల్లడించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని గుత్తా అమిత్‌రెడ్డి స్పష్టం చేశారు.శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన శంకర్ నేత్రాలయ వైద్య బృందాన్ని, సిబ్బందిని గుత్తా అమిత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ బిక్షం, ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, పల్లపు బుద్దుడు, వనమా వెంకటేశ్వర్లు, పోలగోని స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.